ప్రేమంటే...???

నారపరాజు రాఘవరావు



ఆఫీసుకు టయిమయిపోయిందని హడావుడిగా చదువుతున్న పేపరు బల్లమీద పడేసి బాత్‌రూంలో దూరాడు మధుమూర్తి. నీళ్లు తోడుకుంటూంటే ఏదో పాట వినిపించింది బాత్‌రూం కిటికీలోంచి తొంగి చూశాడు ఓర చూపులు చూస్తూ, మంద హాస వదనంతో పాట పాడుతోంది పక్కింటి అమ్మాయి తెల్లగా, గులాబి పువ్వులా, సుకుమారంగా వుంది అనుకుంటూ స్నానం ముగించి బయటకు వచ్చాడు మధుమూర్తి

* * *

గంట మంచి దీర్ఘంగా ఆలోచిస్తోంది సువర్చల అందిన సమాచారం సంతృప్తికరంగానే వుంది బాంకులో ప్రొబేషనరీ ఆఫీసరు అత్తపోరుండదు ఇంతకన్నా మంచి అవకాశమే ముంది! అయితే రిస్కులేని మంచి పథకం వెయ్యాలి అఫ్‌కోర్స్... ప్రిలిమినరీ భాగం అప్పుడే– మొదలెట్టాను వేచిచూడాలి, ఏం జరుగుతుందో! అయినా, తన తండ్రి స్థితిమంతుడు, సమర్థుడయినట్లయితే, ఇన్ని బాధలుండేవి కావు హు. పిల్లల్ని కనడమే తప్ప, సుఖ పెట్టలేనివాడు.

ఆయనకు వచ్చే జీతం యింట్లో సరిగా తిండికి చాలదు బాధగా విటూర్చింది సువర్చల

* * *

'మీరు ఈ రోజు పొద్దున, పన్ను ప్రేమిస్తున్నటుగా వుత్తరం అందించకపోయి వట్టయితే నా జీవితమే నాశనమయిపోయేది మీరు చొరవ తీసుకోవడం నిజంగా నా అదృష్టం" తన్మయంగా కళ్లు మూసుకుని అన్నాడు మధుమూర్తి సువర్చల సిగ్గుగా తలొంచుకొని గడ్డి పరకలను పరీక్ష చేస్తోంది.

'నేను పిరికివాణ్ణి ప్రేమించడమే కాని, ఆ భావనను బయట పెట్టగలిగిన ధైర్యం లేదు మీరిలా వెలిబుచ్చటం మంచిదయింది లేకపోతే నాలో నేను కుమిలి ప్రాణత్యాగం చేసేవాణ్ణి." సువర్చల చప్పున అరచేతితో అతని నోటిని మూసింది మృదువుగా ఓ నిముషం మౌనంగా గడిచింది

"అందుకే ప్రేమ గుడ్డిది అన్నారు మీ పేరు కూడా తెలుసుకోకుండా మీపై నేను అనురాగం పెంచుకోడం, నాకే చిత్రమనిపిస్తోంది." అంది సువర్చల చిత్రంగా కళ్లు మెరిపిస్తూ

"కరెక్ట్! నాకూ మీ పేరు తెలీదు" అన్నాడు మధుమూర్తి ఆనందంగా.

పార్కులో జనం పలచబడ్డారు. ప్రొద్దు

పోయింది గా యిద్దరూ ఒకరి వొకరు సిగ్గుగా చూసుకుంటూ నడుస్తున్నారు

* * *

"అబ్బ! ఈ గోల్కొండకోట కాదుగాని, కాళ్ళు పడిపోతున్నాయండీ!" అంటూ మువర్చల మీదుగా కూలబడుతూ

"అరె! అప్పుడే నిడ యిపోయింది" గాఢరాగా అన్నాడు మధుమూర్తి

"యిప్పుడు మనం పున్నల్ వరకు బస్సులో వెళ్ళగలమా! త్వరగా నీదైనా 'ఆటో' చూడండి అంటి మువర్చల ఆటో కోసం వెళిన మధుమూర్తి గంట తరువాత వాడిని ముఖంతో వచ్చాడు. అంతవరకూ బస్ స్టాపులో అందోళనగా ఎదురుచూస్తున్న మువర్చల, ఒంటరిగా వస్తున్న మధుమూర్తిని చూసి మరింత అంగారుపడుతూ,

"ఆటో ఏదండి?" అని అడిగింది

"దొరకలేదు యిపాతప్పుడు ఈ రాత్రి యిక్కడ ఓ లాడ్జిలో వుండి, వుదయమే వెళ్ళిపోదాం" అన్నాడు

'ఇహ తప్పేదేముంది! రాత్రి మా ఫ్రెండింటో పడుకున్నానని చెప్తాను నాన్నతో" అంది నీరసంగా.

లాడ్జిలో రూమ్ తీసుకున్నారు ప్రక్క మంచంపిద పడుకున్న మువర్చలను తనకింగా చూస్తూ కౌగలించుకున్నాడు మధుమూర్తి వద్దు వద్దంటూ అయిదు నిమిషాలు మువర్చల

ప్రేమంటే...???

పెనుగులాడింతర్వాత పదిలేశాడుమధుమూర్తి. అతనికి చాలా అవమానంగా వుంది 'కోపం వచ్చిందా' అని గోముగా అడిగిన మువర్చలకు 'లేదు' అని సమాధానమిచ్చి ఆ వ్యాడే వసా వంటూ చిరునవ్వు నవ్వి క్రిందికి దిగివెళ్ళాడు మువర్చల రూమ్ బయటకువచ్చి పాలోచనగా చూస్తూ నిలబడిపోయింది

* * *

"డియర్ మువర్చల,

నా పెళ్ళి ఎప్పుడో నిశ్చయమైపోయింది రేపే బయల్దేరి వెళ్ళాలి, నీ అదృష్టం బాగుంది, జారిపోయావు నా చేతుల్లోంచి. ఆఫ్ కోర్స్, ఇహ నీ గురించి పట్టించుకోవడమో చూశానా! నీ పేరు కూడా నా కెప్పుడో తెలుసు సారం! నన్ను చాలా 'పిప్రియర్'గా ప్రేమించావు ఆ ప్రేమలోనే జీవించు

ఇట్లు

మధుమూర్తి.

నవ్వుకుంటూ బాయ్‌ని పిలిచి, "కల్ సుబామే యే పోస్ట్ కర్‌దో" అని కవరు యిచ్చాడు

"వ్వ! లాడ్జిలో రూమ్ దండగ" అని తన్నుతాను తిట్టుకుంటూ పాంట్ వేసుకుని టేబుల్ చెంత పెట్టాడు సిగ్ కాయితం తగిలింది

నీడ

తన నీడ చూసి
తానే భయపడతాడు
అన్నీ వున్న
గొప్పవాడు -
తన నీడే
తనకు తోడుగ
జీవిస్తాడు
ఏమీ లేని
పేదవాడు -

— కాద సరోజారాణి

"డియర్ ఫూల్,

యద్దనపూడి వాసిన కమ్మటి ప్రేమ కథలు నెమరు వేసుకుంటూ నిన్ను ప్రేమించావనుకున్నానా? ప్రేమ! బుల్ షిట్!! నేను చాలా ప్రాక్టికల్ మనిషిని. మా నాన్న నా పెళ్ళి చేయలేడని నాకు తెలుసు అందుకే 'టాప్' చేశాను నేను బి ఎ (సైకాలజీ) చదివాను గురూ! కథ బెడిసి కొడుతోందని యివాళ సాయంత్రమే గ్రహించాను. నీ 'ప్రేటజీ' అంత బలంగా లేదు. ఆటోలు దొరకలేదనడం, నిడుగంటల వరకు టైము తెలీనట్టు నటించడం, చాలా పేలవంగావుంది నీ వ్యూహం పైగా నేను నీకు లొంగకపోతే యిప్పుడే వస్తానని మళ్ళీ క్రిందికి వెళ్ళి 'బాయ్' తో గుసగుసలాడి 'బీరు కొను క్కొచ్చుకోడానికి పోవడం, యివన్నీ నేను చూశాను పాపనేపే ఎకడ్బందిగా వెయ్యాలి ఎటూ మళ్ళీ పెళ్ళి చేసుకునేవాడివి కాదు పైగా, ఫ్రీగా నన్ను అనుభవిస్తామనుకున్న వాడివి రెండు పాయింట్లు నీతో వ్యర్థంగా గడిపినందుకు రెండు వందలు 'చార్జి చేశాను నన్ను పోలవ్వడానికి 'బాయ్'కి పది యిచ్చాను పో... మొత్తం రెండొందల పది డియర్ మధుమూర్తి! నాకు నీ పేరే కాదు! యింకా చాలా తెలుసు మీ నాన్నపేరు రంగనాథం అయన రిటైర్డ్ కలెక్టరు నీకు అమ్మలేదు నీవే.. వ్రతం చెడ్డా ఫలం దక్కింది

.. .."

మధుమూర్తి సూట్‌కేస్ తెరిచి, ఖాళీ అరవంక కసిగా చూస్తుండిపోయాడు